RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 359 పేజీలు - 05 వెల - 04/- శుక్రవారం13 సెప్టెంబర్ 2024



కమ్యూనిస్టు దిగ్గజం

# సీతారాం ఏచూరి కన్నుమూత

- కొంతకాలంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న సీతారాం ఏచూరి
- ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన వైనం

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12: సిపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. గత కొంతకాలంగా ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆగస్టు 19న ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చేరిన సీతారాం ఏచూరి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. సీతారాం ఏచూరి రాజకీయ నాయకుడిగానే కాకుండా ఆర్థిక, సామాజికవేత్తగా, కాలమిస్ట్‌గా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. 1992 నుంచి నేటి వరకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడిగా కొనసాగుతూనే ఉన్నారు. ఇకపోతే 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన సంగతి తెలిసిందే. సీతారాం ఏచూరి మరణం అటు కమ్యూనిస్ట్ వర్గాల్లో, దేశ రాజకీయాల్లోనూ తీవ్ర విషాదం నింపింది. సీతారాం ఏచూరి స్వస్థలం కాకినాడ అయితే తల్లిదండ్రులు మద్రాస్‌లో స్థిరపడటంతో అక్కడ జన్మించారు.12 ఆగస్టు 1952న సోమేశ్వర సోమయాజుల ఏచూరి, కల్పకం దంపతులకు జన్మించారు. సీతారాం ఏచూరి చిన్నతనంలోనే రాజకీయాల్లోకి ప్రవేశించి అంచలంచెలుగా ఎదిగారు.

సీతారాం ఏచూరి రాజకీయ నేపథ్యం.... కుటుంబ నేపథ్యం ఓ సారి తెలుసుకుందాం.

2లో

# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు..!

◆గ్రామాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా
◆పరిశ్రమలకు ఏర్పాటుకు ప్రోత్సాహం.
◆హార్టికల్చర్, ఆక్వా ఫుడ్ ప్రాసెసింగ్ కు
◆సహకారంతో రైతులకు లబ్ధి.
◆వ్యవసాయ ఉత్పత్తులకు ఆహారశుద్ధ
◆ద్వారా విలువపెంపు కార్యక్రమం.
◆ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్
◆శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష.



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ శాఖల్లో ఉన్న పరిస్థితులపై రివ్యూ చేసి పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈ ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి..వాటికి చేయూతను ఇస్తుందని సిఎం అన్నారు. ప్రభుత్వం నుంచి తగు ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని సిఎం అన్నారు. అనేక సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరతిగతిన పూర్తి చేసి వసతులు, సౌకర్యాలు కల్పించి పరిశ్రలమ ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో రైతుల భాగస్వామ్యంతో వారే ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసుకునే అంశంపై కసరత్తు చేయాలని సిఎం అన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్క్ లు ఏర్పాటుచేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు.

మిగతా 2లో

## వైసిపికి మరో భారీ షాక్.. పార్టీ కి బాలినేని గుడ్ బై .?

4లో



# ఉదారంగా సాయం చేయండి..!

-వరద నష్టం అంచనాలపై వచ్చిన కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విన్నపం.



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12: ఏపీలో వరద నష్టం పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసింది. ఏపీలో వరద నష్టంపై అంచనా వివరాలను చంద్రబాబుతో పంచుకుంది. ఈ సందర్భంగా చంద్రబాబు స్పందిస్తూ... రాష్ట్రంలో పంట నష్టంతో పాటు, భారీ స్థాయిలో ఆస్తి నష్టం జరిగిందని, ఏపీలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర బృందాన్ని కోరారు. ఈ విపత్తును సాధారణ విపత్తులా చూడవద్దని విజ్ఞప్తి చేశారు.మిగతాది 2లో...

## క్యాంపు కార్యాలయన్ని, ఫర్నిచర్ ను వెనక్కి తీసుకోండి



-సీఎం కు లేఖ రాసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
కూటమి ప్రభుత్వం వచ్చాక విజయవాడలో పవన్ కు క్యాంపు కార్యాలయం
అయితే మంగళగిరి నివాసం నుంచే కార్యకలాపాలు సాగించాలని పవన్ నిర్ణయం

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు నేడు లేఖ రాశారు. మంగళగిరిలోని తన నివాసాన్ని ఇకపై క్యాంపు కార్యాలయంగానూ ఉపయోగించుకుంటానని వెల్లడించారు. అందుకే, విజయవాడలో కేటాయించిన క్యాంపు కార్యాలయాన్ని, ఫర్నిచర్, ఇతర సామగ్రి సహా వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని పవన్ తన లేఖలో పేర్కొన్నారు. విజయవాడలో ఎంతో విశాలమైన క్యాంపు కార్యాలయాన్ని తనకు కేటాయించడం పట్ల చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఇకపై మంగళగిరిలోని నివాసం నుంచే కార్యకలాపాలు కొనసాగించాలని నిర్ణయించుకున్నందున, విజయవాడ క్యాంపు కార్యాలయాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగిస్తున్నానని జనసేనాని వివరణ ఇచ్చారు.



# ఏపీలో మందుబాబులకు ఇక దసరా పండుగే .!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12 : ఏపీలో మందుబాబులకు గుడ్ న్యూస్. మరో పక్షం రోజుల్లో బ్రాండెడ్ మద్యం అందుబాటులోకి రానుంది. ఐదేళ్లుగా మందుబాబులు పడుతున్న బాధలకు చెక్ పడనుంది.అక్టోబర్ 1 నుంచి కొత్త మద్యం పాలసీ అందుబాటులోకి రానుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. మంత్రులతో క్యాబినెట్ కమిటీని రూపొందించింది. ఆరు రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం విధానాన్ని ఈ కమిటీ అధ్యయనం చేసింది. మంచి మద్యం పాలసీని ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తోంది. అందుబాటు ధరల్లో బ్రాండెడ్ మద్యం అందుబాటులోకి రానుంది. ఇది ఒక విధంగా మద్యం ప్రియులకు శుభవార్త2019 ఎన్నికల్లో పూర్తిగా మద్యం నిషేధిస్తామని జగన్ హామీ ఇచ్చారు.

మిగతాది 2లో...

## సీఎం చంద్రబాబును కలిసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిదంపతులు.!

-హార్దికస్వాగతం పలికిన సీఎం చంద్రబాబు.
-ఇది మర్యాదపూర్వక భేటీ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి.



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12: తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు సతీసమేతంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవాళ ఏపీ రాజధాని అమరావతి విచ్చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఉత్తమ్ కుమార్ దంపతులకు చంద్రబాబు హార్దికస్వాగతం పలికారు. అనంతరం, పలు అంశాలపై వారు ముచ్చటించుకున్నారు. ఈ భేటీపై ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఇవాళ తన భార్య, కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి చంద్రబాబుతో సమావేశమయ్యానని వెల్లడించారు. ఇది మర్యాదపూర్వక భేటీ అని తెలిపారు. ఇటీవల ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం పట్ల, నాలుగోసారి ముఖ్యమంత్రి కావడం పట్ల చంద్రబాబును అభినందించానని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# నింగికేగిన ఉద్యమ కెరటం.!






ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12 : 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ)లో సభ్యుడిగా సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మ్మొదలైంది. ఆ మరుసటి సంవత్సరమే సీపీఎం పార్టీలో చేరారు. ఎమర్జెన్సీ టైంలో కొంతకాలం ఆయన అజ్ఞాత వాసం చేశారు. దేశంలో ఎమర్జెన్సీ ఎత్తివేసిన అనంతరం జేఎన్‌యూ విద్యార్థి నాయకుడిగా సీతారాం ఏచూరి 3సార్లు ఎన్నికయ్యారు. 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా...అనంతరం అధ్యక్షుడిగా పనిచేశారు. అలా అంచెలంచెలుగా ఎదిగి సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. ఇకపోతే 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో 1988లో కేంద్ర కార్యవర్గంలో చోటు దక్కింది. 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి స్థానం దక్కింది. 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

## సీతారాం ఏచూరి విద్యాభ్యాసం

సీతారాం విద్యాభ్యాసమంతా దేశరాజధాని ఢిల్లీలోనే జరిగింది. ఢిల్లీ ఎస్టేట్ స్కూల్లో పాఠశాల విద్య అభ్యసించారు. సీబీఎస్ఈ పరీక్షలో జాతీయస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. సెయింట్ స్టీఫెన్ కళాశాలలో బీఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. డిగ్రీ, పీజీ రెండింటిలోనూ ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యారు. 1975లో దేశంలో ఎమర్జెన్సీ తదనంతరం పరిణామాల నేపథ్యంలో జేఎన్‌యూలో పీ.హెచ్.డీ లో చేరినప్పటికీ డాక్టరేటు పూర్తి చేయలేకపోయారు. ఇకపోతే సీతారాం ఏచూరి వీణా మజుందార్ కుమార్తె ఇంద్రాణి మజుందార్‌ను పెళ్లి చేసుకున్నారు. వీరికి అఖిలా ఏచూరి, కొడుకు ఆశిష్ ఏచూరి పిల్లలు. అనంతరం జర్నలిస్టు సీమా చిశ్తీని రెండో వివాహం చేసుకున్నారు. సీమా చిశ్తీ బీబీసీ హిందీకి ఢిల్ల ఎడిటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం సీమా చిశ్తీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో రెసిడెంట్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. ఇకపోతే కుమార్తె అఖిలా ఏచూరి ఎడిన్ బరోలో ప్రొఫెసర్ కాగా కుమారుడు ఆశిష్ ఏచూరి జర్నలిస్ట్. ఇకపోతే సీతారాం ఏచూరి రచయితగా హిందుస్థాన్ టైమ్స్‌లో లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్ కాలమ్ రాస్తున్నారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోడీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలను సీతారాం ఏచూరి రచించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే సీతారాం ఏచూరి తనకు అంత్యక్రియలు వద్దు అని బతికి ఉన్నప్పుడే కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఆయన మృతదేహాన్ని ఎయిమ్స్‌కు అప్పగించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం పట్ల ప్రజలు ఆయన కుటుంబ సభ్యులను అభినందిస్తున్నారు.సీపీఎం అగ్రనేత, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి కన్నుమూశారు. ఆగస్టు 19న ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఆయన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు.తొలుత ఆయన ఆరోగ్య పరిస్థితి కుదుట పడుతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ.. పరిస్థితి సీరియస్ గా మారడంతో వెంటిలెటర్ పై చికిత్స అందించారు. అనంతరం పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు.

### రాజ్యసభలో ప్రత్యేక గుర్తింపు

రాజ్యసభలో ప్రజా సమస్యలపై పోరాడటంలో కీలకంగా వ్యవహరించారు. దేశ ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకురావడంతోపాటు వాటి పరిష్కారం కోసం అనేక సూచనలు సలహాలు సైతం ఇస్తూఉండేవారు. 2015 మార్చి 3న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానానికి రాజ్యసభలో సీతారాం ఏచూరి సవరణలు ప్రతిపాదించారు. దీనిపై జరిగిన ఓటింగ్‌లో ఆయన సవరణ ప్రతిపాదన నెగ్గింది. రాజ్యసభ చరిత్రలోనే ఇలా జరగటం నాలుగోసారి. ఈ పరిణామాలను మోడీ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోయింది.
ఇకపోతే సీతారాం ఏచూరి అమెరికా విదేశాంగ విధానాన్ని నిత్యం వ్యతిరేకిస్తూ ఉండేవారు. అంతేకాదు భారత గణతంత్ర వేడుకలకు బరాక్ ఒబామా ముఖ్య అతిథిగా రావడాన్ని సైతం తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ఒబామా రాకను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా వామపక్షాలన్నీ నిరసన ప్రదర్శనలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించింది సీతారాం ఏచూరియే అనడంలో ఎలాంటి సందేహం లేదు. దేశంలో ఇస్లాం ఛాందసవాదం పెరగడానికి అమెరికాయే కారణమని ఏచూరి పదేపదే ఆరోపణలు చేసేశారు. అంతేకాదు పశ్చియాసియాలో అమెరికా సైనిక జోక్యం పెరగడం అశాంతికి దారితీసిందని విరుచుకుపడ్డారు. పశ్చిమ ఆసియాలో అమెరికా సైనిక జోక్యం వల్ల ఛాందసవాదం పురుడుపోసుకుంటోందని మండిపడేవారు. అంతేకాదు యావత్ ప్రపంచంపై అమెరికా పెత్తన ధోరణికి పాల్పడుతోందని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఇంధన రవాణా, వ్యాపారాన్ని నియంత్రించాలన్నదే అమెరికా లక్ష్యమంటూ అనేక బహిరంగ వేదికలపై సీతారాం ఏచూరి ధ్వజమెత్తేవారు.
ఇదిలా ఉంటే సీతారాం ఏచూరి కుటుంబం మద్రాసులో స్థిరపడింది. సీతారాం ఏచూరి తల్లిదండ్రులు సర్వేశ్వర సోమయాజి, తల్లి కల్పకం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీఎస్‌గా పనిచేసిన మోహన్ కందాకు స్వయాన మేనల్లుడు. సీతారాం ఏచూరి తల్లి కల్పకం సోదరుడు మోహన్ కందా. సీతారాం ఏచూరి తల్లి కల్పకం ప్రముఖ సంఘసంస్కర్త దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రియ శిష్యురాలు.

### సీతారం ఏచూరి తెలుగు వారే..

సీతారం ఏచూరి 1952, ఆగస్టు 12న చెన్నైలోని ఓ తెలుగు కుటుంబంలో జన్మించారు. ఈయన తండ్రి ఏచూరి సర్వేశ్వర సోమయాజి, తల్లి ఏచూరి కల్పకం. సీతారాం విద్యాభ్యాసం హైదరాబాద్, ఢిల్లీలోనే సాగింది. సీబీఎస్ఈ పరీక్షలో ఆయన జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. సెయింట్ స్టీఫెన్ కళాశాల నుంచి ఆర్థికశాస్త్రంలో బీఏ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుంచి ఎంఏ ఆర్థిక శాస్త్రంలో పట్టా పొందారు. 1974లో సీతారాం స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లో చేరారు. ఆ తర్వాత 1975 లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్)లో సభ్యుడు అయ్యారు. ఆ తర్వాత పార్టీలో కీలకంగా మారారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో ఏచూరి అరెస్టయ్యారు. ఆ సమయంలో జేఎన్‌టీయూలో పీహెచ్‌డీలో చేస్తున్న ఆయన.. డాక్టరేట్ పూర్తి చేయలేకపోయారు. దేశంలో అత్యవసర పరిస్థితిని ఎత్తివేసిన తర్వాత సీతారం జేఎన్‌యూ విద్యార్థి నాయకుడిగా మూడుసార్లు ఎన్నికయ్యారు. 1978లో 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా, ఆ తర్వాత అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అంచెలంచెలుగా ఎదిగి సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. ఏచూరి మొదటి భార్య ఇంద్రాని మజుంబార్. ఆ తర్వాత బీబీసీ హిందీకి ఢిల్లీ ఎడిటర్ అయిన సీమా చిస్తీని రెండో వివాహం చేసుకున్నారు. ఆమె ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో కూడా రెసిడెంట్ ఎడిటర్‌గా పనిచేశారు.

1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కింది. ఇక 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. పార్లమెంటు దృష్టికి ఎన్నో సమస్యలను తీసుకుచ్చి మంచి గుర్తింపును పొందారు. 2006లో బిజినెస్ అడ్వైజరీ కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. 2011లో తిరిగి రాజ్యసభకు తిరిగి ఎన్నికయ్యారు. 2012లో వ్యవసాయ కమిటీ ఛైర్మన్‌గా సేవలందించారు. 2015, ఏప్రిల్ 19న విశాఖపట్నంలో జరిగిన సీపీఐ(ఎం) 21వ కాంగ్రెస్‌లో పార్టీకి ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏచూరి ఎన్నికయ్యారు. అలాగే ఆ ఏడాది బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానానికి రాజ్యసభలో ఏచూరి సవరణలు ప్రతిపాదించారు. దీనిపై జరిగిన ఓటింగ్‌లో ఆయన సవరణ ప్రతిపాదన నెగ్గింది. రాజ్యసభ చరిత్రలోనే ఇలా జరగటం నాలుగోసారి. భారత్‌లో గణతంత్ర వేడుకల సందర్భంగా బరాక్ ఒబామా ముఖ్య అతిథిగా రావడాన్ని వ్యతిరేకించారు. ఇస్లాం ఛాందసవాదం పెరగడానికి అమెరికానే కారణమని ఏచూరి విమర్శించేవారు. ప్రపంచంపై అమెరికా పెత్తనపు ధోరణికి పాల్పడుతోందని ఆరోపిస్తుండేవారు. అలాగే మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సీఏఏ, ఎన్ఆర్‌సీ చట్టాలను కూడా సీతారం ఏచూరి తీవ్రంగా వ్యతిరేకించారు. బీజేపీ దేశంలో మత విద్వేషాన్ని పెంచుతోందని విమర్శలు చేసేవారు. అలాగే జమ్మూ, కాశ్మీర్‌లో ఆర్టికల్ 370, 35A రద్దును కూడా ఆయన వ్యతిరేకించారు.

# రైతుల భాగస్వామ్యంతో ఎంఎస్ఎంఈ పార్కులు.!

*(మొదటి పేజి తరువాయి)*

రాజధానిలో ఎలాగైతే రైతు భాగస్వామ్యంతో వారికి లబ్ది చేకూర్చామో...అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటులోను అవలంభించాలన్నారు. పూణె వంటి చోట్ల ఇలాంటి విధానం అమల్లో ఉందని అధికారులు చెప్పగా అలాంటి విధానాలను పరిశీలించి రాష్ట్రంలో మెరుగ్గా అమలు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో అర్ధంలేని నిబంధనలు తొలగించాలని, సులభంగా అనుమతులు ఇవ్వాలని సిఎం అదేశించారు. నిర్ధేశించిన సమయంలో పరిశ్రమల ఏర్పాటుకు ఏ అధికారి అయినా, విభాగం అయినా అనుమతి ఇవ్వకపోతే ఆటోమేటిక్ గా అనుమతులు పొందే విధానాన్ని అమల్లోకి తేవాలన్నారు. ప్యాకింగ్, డిజిటల్ కామర్స్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే చిన్న పరిశ్రమల ఉత్పత్తులకు డిమాండ్ లభిస్తుందని అన్నారు. డ్వాక్రా సంఘాల వంటి వాటిని ఎంఎస్ఎంఇలతో అనుసంధానం చేయాలని వారిని ప్రోత్సహించాలని అన్నారు. ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పరిశ్రమల ఇన్సెంటివ్స్ ను ఇవ్వాల్సిన అవసరం ఉందని...దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించారు. సాంకేతికత ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెంచేలా అధికారులు కార్యచరణ అమలు చేయాలన్నారు. ఆటోనగర్లను మోడ్రనైజేషన్ చేయాలని, ఎలక్ట్రిక్ వెహికిల్స్ కు సర్వీస్ అందించే విధంగా నైపుణ్యం పెంచాలని సిఎం అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 7 క్లష్టర్లను పూర్తి చెయ్యాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీకి రూ. 100 కోట్లు కేటాయిస్తామని సిఎం తెలిపారు. విశ్వకర్మవంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారులకు రుణాలు, ప్రోత్సాహకాలు, ట్రైనింగ్ అందేలా చూడాలని అన్నారు.
రాష్ట్రంలో ఆహారశుద్ధి రంగంపై సిఎం సమీక్ష చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు రాష్ట్రంలో అపార అవకాశాలు, అనువైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ ఉత్తత్తులకు...ఆహార శుద్ధి పరిశ్రమ ద్వారా ఆదాయాలు పెరుగుతాయని సిఎం అన్నారు. రైతులు తాము పండించే పంటలకు వాళ్లే వాల్యూ ఎడిషన్ ఇచ్చుకునే పరిస్థితి కల్పించే విధంగా పాలసీ తీసుకురావాలని సిఎం అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని వాటిని ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆయా ప్రాంతాల్లో పండే టమాటా, మ్యాంగో, మిరప, పసుపు, ఆక్వా ఉత్పత్తులకు అక్కడే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంఎస్ఎంఈలతో అనుసంధానం చేసి గ్రామాల్లో ప్రోత్సాహం ఇచ్చే విధంగా విధానాలు తీసుకురావాలని సిఎం అధికారులకు సూచించారు. సమీక్షలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో మందుబాబులకు ఇక దసరా పండుగే .!

*(మొదటి పేజి తరువాయి)*


పచ్చని కుటుంబాల్లో చిచ్చు రేపుతున్న మద్యం నిషేధాన్ని అమలు చేస్తానని చెప్పుకొచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక మాట మార్చారు. రాష్ట్ర ఆదాయం దృష్ట్యా ప్రతి ఏడాది మద్య నిషేధాన్ని అమలు చేసి ఎన్నికలకు వెళ్తానని చెప్పుకొచ్చారు. అదే సమయంలో ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలు నడిపే వీలుగా పాలసీని మార్చారు. కానీ గత ఐదేళ్లుగా మద్య నిషేధం అన్నమాట మరిచిపోయారు. అటు నాణ్యమైన మద్యాన్ని అందించలేకపోయారు.గత ఐదేళ్ల కాలంలో దేశంలో ఎక్కడా చూడని,వినని మద్యం బ్రాండ్లు ఏపీలో కనిపించాయి. ధరలు కూడా ఆకాశాన్ని ఉంటాయి. టిడిపి ప్రభుత్వ హయాంలో క్వార్టర్ మద్యం 110 రూపాయలు ఉండగా.. దానిని శత శాతానికి పెంచారు. అయితే మందుబాబులను మద్యానికి దూరం చేయడం కోసమే ధర పెంచినట్లు చెప్పుకొచ్చారు. కమీషన్ల కోసమే అడ్డగోలుగా కంపెనీలకు అనుమతులు ఇచ్చారని విపక్షాలు ఆరోపించినా పెద్దగా పట్టించుకోలేదు. కొత్త బ్రాండ్ల మద్యంతో ప్రజారోగ్యం క్షీణించినా ఖాతరు చేయలేదు. గత ఐదేళ్ల కాలంలో జే బ్రాండ్ మద్యం తాగి వేలాదిమంది చనిపోయారని విపక్షాలు ఆరోపించాయి. అయితే ఈ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మద్యం పాలసీని మార్చింది. అక్టోబర్ 1 నుంచి అమలు చేయనుంది. ప్రభుత్వమే నేరుగా దుకాణాలను నడుపుతుందా? లేకుంటే మళ్లీ లాటరీ సిస్టం తెస్తుందా? అన్నది తెలియాలి.గత ఐదేళ్లుగా మద్యం ప్రభావం మందుబాబులపై పడింది. అనుకున్న స్థాయిలో బ్రాండ్లు లభించక పొరుగు రాష్ట్రాల మద్యంపై ఎక్కువ మంది ఆధారపడ్డారు.అదే సమయంలో నాటుసారా తో పాటు గంజాయి వినియోగం కూడా పెరిగింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి దందా బయటపడుతోంది. దీనికి కొత్త మద్యం పాలసీతో చెక్ పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# ఉదారంగా సాయం చేయండి..!

*(మొదటి పేజి తరువాయి)*

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చిన ఈ విపత్తును సాధారణ విపత్తులా, గతంలో వచ్చిన వరదల్లా చూడవద్దని అన్నారు. రికార్డు స్థాయి వర్షాలు, ఆకస్మిక వరదలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయని...కేంద్రం ఉదారంగా ఆదుకునే విధంగా చూడాలని కేంద్ర బృందాన్ని కోరారు. ప్రజల ఆస్తులకు తీవ్ర నష్టం జరిగిందని పంటలు నీళ్లలో మునిగి రైతులు కుదేలయ్యారని సీఎం అన్నారు. ప్రాణ, ఆస్థి నష్టంతో పాటు తాగడానికి నీళ్లు, తినడానికి తిండి లేక ప్రాణభయంతో తీవ్ర క్షోభను అనుభవించారని సీఎం చెప్పారు. ప్రజలను తిరిగి నిలబెట్టేలా కేంద్రం సాయం చేసేలా చూడమని కేంద్ర బృందాన్ని కోరారు. రెండు రోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్ల వర్షం కురిసింది.కృష్ణా బ్యారేజీ చరిత్రలో ఇంత పెద్ద వరద ఎప్పుడూ రాలేదు. గరిష్టంగా 11.90 లక్షల క్యూసెక్కుల వరదకు అనుగుణంగా ప్రకాశం బ్యారేజీని నిర్మించారు. నష్టపోయిన కౌలురైతులకు సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉంది. రోడ్లు, ఇరిగేషన్ వ్యవస్థకు తీవ్ర నష్టం జరిగింది. సర్వం కోల్పోయి కష్టాల్లో ఉన్న వరద బాధితులకు, రైతులకు మంచి ప్యాకేజీ ఇస్తే తప్ప తిరిగి కోలుకోలేరు. అందుకే సాధారణ విపత్తులా దీన్ని చూడవద్దు అని కోరుతున్నా" అని సీఎం కేంద్ర బృందానికి వివరించారు.

# వెలుగులోకి వస్తున్న.. విడుదల అవినీతి లీలలు.?



గత వైకాపా ప్రభుత్వంలో మంత్రులుగా పని చేసిన వారి లీలలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా విడదల రజినీ మంత్రిగా ఉన్న సమయంలో చేసిన అవినీతి ఇపుడు వెలుగులోకి వచ్చింది.నిజానికి అధికారంలో ఉన్న సమయంలోనే ఈమె చేసిన అవినీతి గురించి విస్తృతంగానే ప్రచారం జరిగింది. అయితే, ఆమెకు మాజీ సీఎం జగన్ అడ్డుకట్ట వేయలేదు. అప్పట్లో బాధితులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక అల్లాడారు. ప్రభుత్వం మారడంతో వారంతా బయటకొచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, పోలీసులతో చెప్పుకొంటున్నారు.
జగనన్న కాలనీ పేరిట తమవద్ద భూములు సేకరించి కమీషన్ వసూలు చేశారని, అవి ఇప్పించాలని జూన్ నెలలో చిలకలూరిపేట మండల రైతులు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకు మొరపెట్టుకున్నారు. చిలకలూరిపేట మండలం పసుమర్రుకు, గుడిపూడి గ్రామాల రైతుల నుంచి 200 ఎకరాలను మాజీమంత్రి రజినీ అనుచరులు సేకరించారు. 32 మంది నుంచి తొలుత 50 ఎకరాలు సేకరించారు. ఈ వ్యవహారంలో తమకు రజినీ నుంచి రూ.1.16 కోట్లు రావాల్సి ఉందని రైతులంతా పోలీసులు, ఎంపీకి విన్నవించుకోగా, ఆ మొత్తాన్ని ఇప్పించారు.
మాజీమంత్రి రజినీ రంగంలోకి దిగి రూ.5 కోట్లు ఇవ్వాలని.. లేకపోతే వ్యాపారం ఎలా చేస్తావో చూస్తానని తనను బెదిరించారని ఓ స్టోన్ క్రషర్ యజమాని పోలీసులకు తాజాగా ఫిర్యాదుచేశారు. తనతోపాటు మరో ముగ్గురు కలిసి స్టోన్ క్రషర్ నడిపిస్తుంటే మాజీమంత్రి రజినీ బెదిరించారని యడ్లపాడుకు చెందిన నల్లపనేని చలపతిరావు ఫిర్యాదు చేయడం కలకలం రేపింది. ఆమెకు వత్తాసుగా అప్పటి విజిలెన్స్ ఎస్పీ జాషువా కూడా డబ్బులు ఇవ్వకపోతే రూ.50 కోట్ల జరిమానా చెల్లించాల్సి ఉంటుందని బాధితులను వేధించారు. దీంతో చేసేదిలేక రూ.2.20 కోట్లు రజినికి, ఆమె అనుచరులకు ఇచ్చామని, వాటిని తిరిగి ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు. ఇదే విధంగా పలువురు బాధితులు రజినీ ఆగడాలపై ఫిర్యాదులు చేసేందుకు ముందుకు వస్తున్నారు.

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు చేపట్టండి.

## -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 12:
ఈనెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు అన్ని గ్రామాలలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.
గురువారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డిపిఓ మంజుల వాణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతపై ర్యాలీలు, మానవహారాలు, వర్క్ షాపులు నిర్వహించి ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ప్రారంభించి అన్ని ప్రదేశాలలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు పంచాయతీ, మున్సిపల్ అధికారులు, ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నీటి వనరుల ప్రాధాన్యాన్ని తెలియజేయడం, ప్రభుత్వ భవనాలు, సంస్మరణీయ స్థలాల సమీపాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వ్యర్థాలు లేని భారతదేశాన్ని



సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.
అంతకుముందు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ దివాస్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమ అమలుపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పరికరాల సామాగ్రి కొనుగోలు చేయాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మురికి కాలువలను శుభ్రం చేయడం, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ.

## - మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి చెక్ అందజేత.





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:
నంద్యాల ఎస్ డి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత కొండారెడ్డి మరియు కరుణామయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం దండే దస్తగిరి , దండే నరేష్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుల తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన వరద విపత్తుల కారణంగా నష్టపోయిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎస్ డి ఆర్ స్కూల్ లక్ష రూపాయలు , కరుణామయ స్కూల్స్ 30 వేల రూపాయలు విరాళంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి ఫరూక్ కు చెక్కులను అందించడం జరిగిందని
ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు ఏర్పడి తీవ్రంగా నష్టపోయిన వారికి తమ వంతు సహాయంగా పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని, రాష్ట్రంలో ఎలాంటి విపత్తులు ఎదురైనా నంద్యాల విద్యాసంస్థల తరఫున ఆపన్న హస్తం అందజేస్తున్నారని తెలియజేశారు . చిన్నప్పటి నుంచే విద్యార్థులకు సేవాగుణం అలవాటు చేస్తున్న ఎస్ డి ఆర్ స్కూల్స్ అధినేత కొండారెడ్డి ని మరియు కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి , దండే నరేష్ ని అభినందించారు అందరూ ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు కష్టాలలో ఉన్న వ్యక్తులకు సహాయం అందించే గుణం అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్డిఆర్ పాఠశాల అధినేత కొండారెడ్డి మరియు కరుణామయ పాఠశాల అధినేత దండే దస్తగిరి , కరస్పాండెంట్ దండే వెంకట నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, క్రమశిక్షణతో పాటు కష్టాలలో ఉన్న వ్యక్తులకు సహాయం అందించాలనే గుణం విద్యాసంస్థలలో పిల్లలకు నేర్పించడం జరుగుతుందని, ఒక్క పిలుపుతో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ఎండి ఫయాజ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్టానికి జగన్ విఘ్నాలు తొలగాలి...

# అభివృద్ధి మెరవాలి.

## -శ్రీ గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.






ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:
రాష్ట్రానికి సాధ్యమైనంత త్వరగా జగన్ రెడ్డి విఘ్నాలు తొలగి అభివృద్ధిలో పరుగులు తీయాలని ఆ వినాయకుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల స్థానిక గాంధీ చౌక్ నందు ఏర్పాటుచేసిన శ్రీ గణేష్ నిమజ్జనోత్సవ కమిటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . అంతకుముందు భవనాసి జువెలర్స్ వారు అతిధులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవ నిమజ్జనోత్సవ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు అలాగే 74 ఏళ్ల వయసులోనూ రాష్ట్రం అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలు తీర్చడం కోసం నవయువకుడిగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మరింత శక్తిసామర్థ్యాలు ఇవ్వాలని ఆ గణపయ్యను వేడుకుంటున్నామన్నారు. నంద్యాల స్థానిక గాంధీ చౌక్ నందు ఏర్పాటు చేసిన వినాయక వరసగా రావడంతో వారికి జ్ఞాపకను అందజేయడం జరిగింది. అంతేకాకుండా మళ్లొచ్చే ఉత్సవాల నాటికి ముఖ్యమంత్రి తలపెట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా ముందు కు సాగాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నామన్నారు. నంద్యాల నియోజకవర్గం ప్రజలకు ఏ లోటు రాకుండా చూడాలని, రైతులకు మంచి దిగుబడులు, యువతకు మంచి అవకాశాలను అందించాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు తులసి రెడ్డి గోపిశెట్టి నరసింహారావు రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి అశ్విని కుమార్ గురురాజ విద్యాసంస్థల అధినేత దస్తగిరి రెడ్డి , గంగిశెట్టి విజయకుమార్ , చింతకాయల సుధాకర్ , ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధంశెట్టి రాజారామ్ మామిడి నాగరాజు కుమార్ , హైగ్రీవ చారి గోవిందు నాయుడు కామిని మల్లికార్జున చలం బాబు సానిపల్లె సుదర్శన్ రెడ్డి బాచం నాగేశ్వర్ రెడ్డి , రంగా పినాకపాణి యక్కిల్లి సుబ్బారావు ఆర్ల వెంకటస్వామి వెంకటేశ్వరరావు సెవెన్ హిల్స్ మారుతి కుమార్ చందా చంద్రమోహన్ చింత సుదర్శన్ రెడ్డి కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్ అడగాళ్ళ కృష్ణమూర్తి అవ్వరు గిరినాథ్ తాళంకి ప్రవీణ్ కుమార్ (గోపి) ముక్కుమల్ల వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి.

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 12:
ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద ఇళ్ల నిర్మాణాల ప్రగతి అధ్వానరీతిలో ఉందని పనితీరు మెరుగుపరచుకొని ఈ వారంలో పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హౌసింగ్ ఏఈ, డిఇ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఛాంబర్ నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ప్రతిరోజు కనీసం రెండు పూర్తిస్థాయికి పది ఇల్లు స్టేజ్ కన్వర్షన్ స్థాయికి తీసుకురావాలని గత సమావేశంలో ఆదేశించినప్పటికీ ఇంజనీరింగ్ అధికారులు శ్రద్ధ చూపకపోవడం బాధాకరం అన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద 2,600 గృహాల లక్ష్యానికి గాను కేవలం 243 మాత్రమే పూర్తిచేసి తొమ్మిది శాతం సాధించారని కలెక్టర్ అన్నారు. నందికొట్కూరు, పాములపాడు, ఆత్మకూరు, ప్యాపిలి, బేతంచెర్ల, మిడుతూరు, జూపాడు బంగ్లా తదితర మండలాలు జీరో శాతం కూడా సాధించలేదనన్నారు. జిల్లా యావరేజ్ లో దాదాపు 15 మండలాలు 10 శాతం పురోగతిని కూడ చూపలేదన్నారు. గృహ నిర్మాణాల పురోగతిపై ప్రతి గురువారం తాను సమీక్షిస్తానని గృహ నిర్మాణాల వేగవంతంపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాల లక్ష్యం ఎక్కువ ఉన్న మండలాలు కూడా ఎందుకు చేయలేకపోతున్నారని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. వచ్చే వారానికి ఏదైతే పూర్తి చేస్తామని చెబుతున్నారో దానిపైననే సమీక్ష నిర్వహిస్తానన్నారు. వచ్చే వారానికి 500 గృహాలు పూర్తి కావాలని ఆమె ఆదేశించారు.

# సీఎం సహాయ నిధికి కరుణామయ విద్యాసంస్థలు 30000 రూ"ల విరాళం.

## -న్యాయ మరియు మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డి ఫరూక్ కి చెక్ అందజేత.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:
కరుణామయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుల తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన వరద విపత్తుల కారణంగా నష్టపోయిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధికి 30 వేల రూపాయలు విరాళంగా న్యాయశాఖ మరియు మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి ఫరూక్ కి అందించడం జరిగిందని పాఠశాల చైర్మన్ దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా దండే దస్తగిరి మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు ఏర్పడి తీవ్రంగా నష్టపోయిన వారికి తమ వంతు సహాయంగా ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని, రాష్ట్రంలో ఎలాంటి విపత్తులు ఎదురైనా కరుణామయ విద్యాసంస్థల తరపున ఆపన్న హస్తం అందజేస్తామని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ దండే వెంకట నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, క్రమశిక్షణతో పాటు కష్టాలలో ఉన్న వ్యక్తులకు సహాయం అందించాలనే గుణం కరుణామయ విద్యాసంస్థలలో పిల్లలకు నేర్పించడం జరుగుతుందని, ఒక్క పిలుపుతో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం ఇవ్వడం ఆనందంగా ఉందని తెలిపారు. మంత్రివర్యులు ఎన్.ఎం.డి ఫరూక్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థులకు సేవాగుణం అలవాటు చేస్తున్న కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరిని అభినందిస్తున్నానని, అందరూ ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు కష్టాలలో ఉన్న వ్యక్తులకు సహాయం అందించే గుణం అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ దండే దస్తగిరి మంచి సేవా భావం కలిగిన వ్యక్తి అని, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, ఇప్పుడు మరోసారి ఆయన వరద ప్రభావిత ప్రాంతాలలో ఇబ్బంది పడుతున్న ప్రజలకు చేయూత అందివ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు ఎన్.ఎం.డి ఫయాజ్ పాల్గొన్నారు.

# మానవత్వంతో వరద బాధితులకు సహాయం అందిద్దాం.!

## -కూరగాయల మార్కెట్లో విరాళాలు సేకరణ.






ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:
పకృతి విలయ తాండవం పేద,ధనిక,మధ్య తరగతి ప్రజలకు అందరినీ రోడ్డున పడేసింది. భారీ వరదలకు విజయవాడ అతలాకుతలం అయింది. మూడు రోజులు ఏకధాటిగా 40 సెంటీమీటర్ల వర్షం పడడంతో ఒక్క సారిగా బుడమేరు కట్టలు తెగిపోవడంతో వరద ప్రవాహం విజయవాడ వరద ముంపుకు గురైంది. ప్రజలు కట్టుబట్టలతో ప్రాణాలు కాపాడుకున్నారు. ప్రభుత్వం వరదబడితులకు సహాయ కార్యక్రమాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నంద్యాల కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్, అర్షద్ ల ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలకు విజయవాడ ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ఒక్కసారిగా భారీ వర్షాలు పడడంతో అన్ని వర్గాల ప్రజలు సర్వం కోల్పోయారని అన్నారు. కుల మతాలకు అతీతంగా మానవత్వంతో ప్రతిఒక్కరూ సహాయం చేయాలని అన్నారు. మా వంతు సహాయంగా కూరగాయల మార్కెట్ లో కూరగాయలు,అల్లం,ఉల్లిగడ్డ,కరివేపాకు,కొత్తిమిర,తమల పాకులు, ఆకు కూరలు విక్రయించే హోల్సేల్,రిటైల్ వ్యాపారుల వద్ద వారికి తోచిన విధంగా విజయవాడ బాధితులకు చేతనైనా సహాయం అందించారు. ప్రజలు అందరూ ఉడతా భక్తిగా చేతనైనా సహాయం అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బాస్,సలీం,అయూబ్ భాష,ఆసిఫ్ తదితరులు విరాళాలు సేకరించారు.

# ప్రకృతి కరుణించినా సీమ ప్రాజెక్టులకు ఎందుకు ఈ దుస్థితి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12: రాయలసీమ అభివృద్ధి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత, పౌర సమాజం అవగాహన, భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో సెప్టెంబరు, 2 గురువారం నంద్యాల లో నిర్వహించడం జరిగింది. లాయర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాయలసీమలోని ఎనిమిది జిల్లాల నుండి ప్రజా సంఘాల నాయకులు, రైతు ప్రతినిధులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బొజ్జా దశరథ రామిరెడ్డి రాయలసీమ అభివృద్ధి, పాలకుల బాధ్యత, పౌర సమాజం అవగాహన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజాసంఘాల ప్రతినిధులకు, నంద్యాల పుర ప్రముఖులకు, రైతులకు అవగాహన కలగజేశారు. ఇందులో ముఖ్యంగా శ్రీశైలం రిజర్వాయర్ లో వరద మొదలై 60 రోజులు అయినప్పటికీ శ్రీశైలం నిండుకుండ లాగా 50 రోజుల నుండి ఉన్నప్పటికీ రాయలసీమలో రిజర్వాయర్ లన్నీ వెలవెలబోతున్నాయి. శ్రీశైలం రిజర్వాయర్ నిండుకుండలా ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడు నుండి రోజూ నాలుగు టి ఎం సీ లు పొందే అవకాశం ఉంది. దీని ద్వారా ఈ 50 రోజుల కాలంలో 200 టి ఎం సీ ల నీటిని పొంది ఉండాలి. అదేవిధంగా మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా నాలుగు రోజులకు ఒక టీఎంసీ లాగా ఈ 50 రోజుల్లో సుమారు 12 టీఎంసీలు నీటిని పొంది ఉండాలి. మొత్తంగా ఈ రెండు మార్గాల ద్వారా సుమారు 210 టీఎంసీ ల నీటిని పొంది ఉండాలి. కానీ రాయలసీమ రిజర్వాయర్ల నిర్వహణ లోపంతో, ప్రధాన కాలువల లోపంతో కేవలం 80 టీఎంసీ లు మాత్రమే నిలువ చేసుకోగలిగింది. సుదీర్ఘకాలం వరద ఉన్నప్పుడు కూడా, నీటిని తీసుకునే మార్గాలు ఉన్నప్పటికీ ప్రాజెక్టుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల రాయలసీమ సాగునీటి రంగం అనుభవిస్తున్న దుస్థితిని దశరథరామిరెడ్డి వివరించారు. ఆంధ్రప్రదేశ్లో 42 శాతం భూభాగం ఉన్నా గత పది సంవత్సరాలుగా రాష్ట్ర బడ్జెట్లో రాయలసీమకు కేవలం 15 శాతం నిధులు కేటాయించడం వల్లనే రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు శిథిలావస్థకు చేరాయి అన్న విషయాన్ని బొజ్జా వివరించారు.

కృష్ణా డెల్టాకు కేటాయించిన 101టీఎంసీ ల నీటిని నాగార్జునసాగర్ - ప్రకాశం బ్యారేజీ మధ్య తెలంగాణ నుండి ప్రవహించే మూసి, పాలేరు, మున్నేరు మొదలైన నదులు నుండి పొందే హక్కును బచావత్ కలగజేసిందని వివరించారు. కానీ ఈ హక్కును నీటిలో కేవలం 20 టి.యం.సి ల నీటిని పొందే అవకాశం ఉందనీ, మిగిలిన నీటిని నాగార్జునసాగర్ ద్వారా శ్రీశైలం నుండి పొందే లాగా జూన్ 18, 19, 2015లో జరిగిన కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయం జరిగేలాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరించింది. ఇంకొక మాటలో చెప్పాలంటే కృష్ణా డెల్టాకు కేటాయించిన నీటిని సముద్రంలోకి పారబోస్తూ ఇటు రాయలసీమ అటు నాగార్జునసాగర్ వాడుకోవాల్సిన నీటిని పొందేలాగా పై సమావేశంలో తీర్మానాలు చేశారు. కృష్ణా డెల్టాకు నాగార్జునసాగర్ దిగువన లభించే కృష్ణా జలాలను వినియోగించుకోకపోతే పోలవరం నిర్మాణం జరిగినా ఇటు రాయలసీమ నీటి హక్కులకు, నాగార్జునసాగర్ నీటి హక్కులకు లేదా అటు పోలవరం ఎడమ కాలవ ద్వారా గోదావరి ఉత్తరాంధ్ర హక్కులకు భంగం కలిగే పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ఈ విషయాలపై సమగ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని బొజ్జ దశరథరామిరెడ్డి వివరించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నీటి అవసరాలకు శ్రీశైలం రిజర్వాయర్ అత్యంత కీలకమని ఆ రిజర్వాయర్ యొక్క జీవితకాలం పెంచుకోవడం ఈ ప్రాజెక్టు మీద రెండు రాష్ట్రాల్లో ఆధారపడిన 50 లక్షల ఎకరాల సాగునీటికి అత్యవసరమని వివరించారు. ప్రాజెక్టు జీవిత కాలాన్ని పెంచడానికి ఉన్న ఏకైక మార్గం సిద్దేశ్వరం అలుగు నిర్మాణం అని వివరించారు. అదే విధంగా కృష్ణా నదిలో వరదలు రాకుండా రాయలసీమలో కరువు రాకుండా నివారించడానికి కృష్ణా నది ఎగువన గుండ్రేవుల రిజర్వాయర్, తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, వేదవతి ఎత్తుపోతల పథకం, మాలిగ్నూర్ నుండి తుంగభద్ర వరద కాలువ చేపట్టాలని బొజ్జా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలన్నీ నెరవేర్చడానికి రాయలసీమ భూభాగానికి సమానంగా రాష్ట్ర సాగునీటి బడ్జెట్లో 42 శాతం నిధులు రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంచారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానాభివృద్ధి చెందడానికి ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన నిధులు, స్పెషల్ పర్పస్ వెహికల్ ద్వారా ప్రత్యేక నిధులు, రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన ప్రత్యేక ప్యాకేజీ నిధులను సాధించాలని కోరారు. రాయలసీమలో నెలకొల్పిన ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిషన్ కార్యాలయము, మానవ హక్కుల కార్యాలయము, లోకాయుక్త కార్యాలయము , ఉర్దూ యూనివర్సిటీ, లా యూనివర్సిటీ ఇక్కడే కొనసాగించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు హామీలు ఇచ్చినట్టుగా హైకోర్టు, సీడ్ హబ్, హార్టికల్చర్ కేంద్రాన్ని రాయలసీమ ఏర్పాటు చేయాలని కోరారు. సిడ్ హబ్, హార్టికల్చర్ కేంద్రాల లక్ష్యం నెరవేరాలంటే ఏపీ విత్తానాభివృద్ధి సంస్థ, విత్తన ధ్రువీకరణ కేంద్రము, హార్టికల్చర్ కమిషనరేట్, మార్కెటింగ్, వివిధ మౌలిక వసతులను రాయలసీమలో ఏర్పాటు చేయాలని కోరారు.రాయలసీమ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలలో రాయలసీమ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సమావేశంలో వక్తలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో అత్యంత కీలకంగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణకై కృష్ణా నది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.నీళ్ళున్నా రాయలసీమ ప్రాజెక్టులకు నీరు ఎందుకు చేరడం లేదు.



### కుందూ నదిలో వరదలకు కారణం ప్రకృతా..?

హక్కున్న కృష్ణా జలాలనే కృష్ణా డెల్టా వినియోగిస్తున్నదా..?పోలవరం ప్రాజెక్టుతో ఏయే ప్రాంతాలకు ప్రయోజనం? పోలవరం ద్వారా ఆదా అయిన 80 టీఎంసీ లు రాయలసీమ పొందగలదా..?

### శ్రీశైలం ప్రాజెక్టు బహుళార్థక ప్రాజెక్టే..

కృష్ణా నదిలో వరదల నివారణకు రాయలసీమలో రిజర్వాయర్లు, రాయలసీమలో ఏర్పాటు చేసిన కార్యాలయాల కొనసాగింపు, రాయలసీమ సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులు తదితర అంశాలపై బొజ్జా దశరథరామిరెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందిరినీ ఆకట్టుకుంది

ఈ సమావేశానికి రాయలసీమ ఉమ్మడి నాలుగు జిల్లాలనుండి ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మహానంది క్షేత్ర ఆవరణలో గుర్రాలతో భయపడు తున్న భక్తులు

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 12: మహానంది క్షేత్ర ఆవరణలో ఆలయం ప్రధాన గోపురం ముందు భాగంలో గుర్రాలు స్వైర విహారం చేస్తూ ఉండటంతో భక్తులు బెంబేలెత్తిపోతున్నారు. నంది సర్కిల్ ను దాటుకొని లోపలికి వచ్చి గుర్రాలు పచ్చిక మేసి ఇక్కడే సేద తీరి అనంతరం ఉరుకులు పరుగులు చేస్తూ ఉండటంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు ఆరోపిస్తున్నారు. మహానంది క్షేత్ర ఆవరణ లోపల బయట చిట్టడివి/ పచ్చికబైళ్లను తలపిస్తున్నాయని భక్తుల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. క్షేత్రంలోని చిన్న కోనేరులు ఉన్న ప్రాంత సమీపంలో కేశఖండన శాల దాని సమీపంలోని స్త్రీలు దుస్తులు మార్చుకునే చుట్టుపక్కల ప్రాంతాలు పచ్చిక బైళ్ళతో నిండి ఉండడంతో విష సర్పాలు సంచరిస్తున్నాయని భక్తులు ఆరోపిస్తున్న ఇవి ఏమి అధికారులకు పట్టి పట్టణకు వ్యవహరిస్తున్నట్లు సమాచారం. ఏజెన్సీ సిబ్బంది దాదాపు 72 మంది ఉన్నారు. అందులో 70% సిబ్బందిని పారిశుద్ధ్య పనుల కొరకు నియమించుకున్నారు. కానీ ఆ 70 శాతం మంది వివిధ రాజకీయ కారణాల రీత్యా పారిశుద్ధ్య పనుల్లో



కాకుండా ఇతర విభాగాల్లో తమకు అనుకూలమైన వారిని అనుకూల వాతావరణం లో నియమించుకొని క్షేత్ర పరిసర ప్రాంతాలు శుభ్రం చేయకుండా గాలికి వదిలేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్ల మత్తులో పడి అధికారులు ఏజెన్సీ ఉద్యోగులను భుజాన ఎత్తుకొని తిరుగుతూ, ఆలయ ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణ నెలకొందని భక్తులు చీకొడుతున్న తమకేంటి లే అనే ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఒకవైపు గుర్రాలు ఆలయ ప్రధాన గోపురం ముందు పచ్చికమేస్తూ ఒకదాని వెంట ఒకటి ఉరుకులు పరుగులు తీస్తూ ఉన్న వాటిని బయటికి పంపించే నాధుడు కరువయ్యాడని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఉన్నతాధికారి ఇన్చార్జి కావడంతో పాటు ఎప్పుడో ఒకసారి వస్తువు పోతూ ఉండడంతో పర్యవేక్షణ లోపించడంతో క్షేత్ర పరిసర ప్రాంతాలు చిట్టడివిగా మారడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నట్లు తెలుస్తుంది.

# వైసిపికి మరో భారీ షాక్.. పార్టీ కి బాలినేని గుడ్ బై .?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆ పార్టీకి పెద్ద షాకే ఇచ్చారు.వైసీపీని వీడనున్నట్లు సన్నిహితులకు స్పష్టం చేసేశారు. నిజానికి, ఎన్నికలకు ముందరే బాలినేని వైసీపీని వీడతారనే ప్రచారం జరిగింది. అధినేత జగన్ బుజ్జగింపులతో బాలినేని, ఒకింత మెత్తబడ్డారు. అయితే, ఎన్నికల్లో బాలినేనికి వ్యతిరేకంగా వైసీపీలోనే ఓ వర్గం పని చేసిందని బాలనేని



సన్నిహితులు చెబుతుంటారు.పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత దక్కడంలేదన్నది గత కొంత కాలంగా బాలినేని శ్రీనివాస్ రెడ్డి తన సన్నిహితుల వద్ద వాపోతున్న అంశం. ఈ విషయమై అధినేత జగన్తో ఎన్నిసార్లు చర్చలు జరిపినా, పరిస్థితుల్లో మార్పు రావడంలేదని బాలినేని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జగన్ మోహన్ రెడ్డికీ, తనలాంటి నిఖార్సయిన నాయకులకీ మధ్య గ్యాప్ బాగా పెరిగిపోయిందని, కొందరు చెప్పిన చెప్పుడు మాటలు విని, పార్టీని నాశనం చేసుకున్నారని సన్నిహితుల వద్ద వైఎస్ జగన్ మీద బాలినేని విమర్శలు చేసినట్లు తెలుస్తోంది.కాగా, జనసేనలోకి వెళ్ళేందుకు గతంలో ప్రయత్నించిన బాలినేనికి, టిక్కెట్ విషయంలో సరైన హామీ దక్కకపోవడంతో ఆయన ఆగిపోయారని అంటారు. మరి, ఈసారి ఆయన పార్టీ మారితే, ఏ పార్టీలోకి వెళతారు.? అన్నది చర్చనీయాంశంగా మారింది.టీడీపీలోకి వెళతారా.? బీజేపీ వైపు బాలినేని చూస్తారా.? అన్నదానిపై భిన్న వాదనలున్నాయి. వాస్తవానికి పవన్ కళ్యాణ్ అంటే, వ్యక్తిగతంగా బాలినేని శ్రీనివాస్ రెడ్డికి కొంత సానుకూలత వుంది. రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు.

# జగన్ కు హైకోర్టు చురకలు.. కోర్టుకు రావాల్సిందేనని ఆదేశాలు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12: ఎన్నికలు పూర్తయినప్పటి నుంచి ఏదో ఒక కేసులో వైసీపీ, ఆ పార్టీ నేతలు ప్రజల నోళ్లలో నానుతూనే ఉన్నారు. ప్రభుత్వం మారడం, మళ్ళీ టీడీపీ ప్రభుత్వం రావడం, చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టడంతో గతంలో టీడీపీ కార్యాలయం, చంద్రబాబు నివాసంపై జరిగిన దాడుల కేసు దర్యాప్తులో వేగం వచ్చింది.ఈ కేసుల్లో చాలా మంది వైసీపీ సీనియర్ నేతల పేర్లు ఉన్నాయి. వారి ముందస్తు బెయిల్ పిటిషన్ను తిరస్కరించడంతో పాటు వారికి అరెస్ట్ నుంచి మినహాయింపు ఇవ్వడానికి కూడా హైకోర్టు నిరాకరించింది. దీంతో చాలా మంది నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో తాజాగా జగన్.. న్యాయస్థానం ముందు హాజరై తీరాల్సిందేనంటూ హైకోర్టు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. పాస్పోర్ట్ విషయంలో తనకు 5 ఏళ్లకు రెన్యూవల్ సదుపాయం కల్పించాలన్న జగన్ వాదనను విజయవాడ కోర్టు తిరస్కరించడంతో ఇదే వ్యవహారంపై జగన్.. హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో భాగంగా ఈరోజు హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. జగన్ కోర్టుకు రావాల్సిందేనని, ఆ విషయం ఆయనకు కూడా తెలుసంటూ జగన్ తలంటింది న్యాయస్థానం. ఎన్ఓసీ జారీ విషయంలో కోర్టు ముందు హాజరై జగన్ రూ.20 సొంత పూచి కత్తు కట్టాలన్న విజయవాడ కోర్టు నిర్ణయం విషయంలో కూడా తాను జోక్యం చేసుకోలేనని హైకోర్టు తేల్చి చెప్పింది. కోర్టు ఆదేశాలకు ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని, ప్రజా జీవితంలో ఉన్న పిటిషనర్ వైఎస్ జగన్కు ఈ విషయం బాగా తెలుసుంటూ వ్యాఖ్యానించింది ఉన్నతన్యాయస్థానం.

"విజయవాడ ప్రత్యేక కోర్టులో 2018లో దాఖలైన పరువు నష్టం దావా కేసు ఇంకా పెండింగ్లోనే ఉంది. ఈ కేసు విచారణలో సహ నిందితుడు పాల్గొంటూనే ఉన్నారు. అదే విధంగా జగన్ కూడా పాల్గొంటారని భావించడం సహజం. కానీ అలా జరగలేదు. అప్పటి నుంచి ఈ కేసు పెండింగ్లోనే ఉంటూ వచ్చింది. ఇప్పుడు తాజాగా పాస్పోర్ట్ రిన్యూవల్కు విజయవాడ కోర్టు జగన్ ఆశించినట్లు ఐదేళ్లకు కాకుండా ఏడాదికే ఇవ్వడం వల్లే హైకోర్టును ఆశ్రయించారు. ప్రత్యేక కోర్టు షరతు పెట్టడంతోనే పాస్పోర్ట్ ఎన్ఓసీ కోసం జగన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని బట్టి చూస్తే జగన్ కేవలం తనకు అవసరం అయినప్పుడు మాత్రమే న్యాయవిచారణకు హాజరవుతున్నట్లు ఉంది" అని హైకోర్టు ఆక్షేపించింది.




"పరువు నష్టం కేసులో సమన్లు అందకపోవడంతో తనను పూచీకత్తు సమర్పించలని ప్రత్యేక కోర్టు ఆదేశించలేదనే జగన్ వాదన సరికాదు. సమన్లు కేవలం సదరు కేసులో పెండింగ్లో ఉందని, విచారణ ప్రక్రియలో పాల్గొనాలని సమాచారాన్ని మాత్రమే తెలియజేసే పత్రాలు. పరువు నష్టం కేసులో న్యాయవాది సహాయంతో జగన్ తనకు సానుకూల ఉత్తర్వులు కూడా పొందారు. కోర్టు విచారణకు సహకరిస్తానని, దానికి లోబడి ఉన్నా చెప్తూనే పూచీకత్తు సమర్పించాలని ఇచ్చిన ఆదేశాలను జగన్ ప్రశ్నిస్తున్నారు. అది సరైన పద్ధతి కాదు" అని న్యాయస్థానం తెలిపింది. అంతేకాకుండా కోర్టుకు హాజరైతే భద్రతాపరమైన ఇబ్బందులు ఏర్పడతాయన్న జగన్ వాదనపై కూడా న్యాయస్థానం స్పందించింది. రాజకీయ ప్రముఖుల కేసులను విచారించే కోర్టు దగ్గర ఈ భద్రతాపరమైన ఇబ్బందులు కలగడం వంటివి సర్వసాధారణమని తెలిపింది.

వైఎస్ జగన్ తాను సీఎంగా ఉన్న సమయంలో డిప్లొమాటిక్ పాస్పోర్ట్తో విదేశీ పర్యటనలు చేశారు. ఇప్పుడు అధికారం పోవడంతో ఆయన డిప్లొమాటిక్ పాస్పోర్ట్ను అధికారులు రద్దు చేశారు. దీంతో సాధారణ పాస్పోర్ట్ రెన్యూవల్ కోసం వైఎస్ జగన్.. సీబీఐ కోర్టును ఆశ్రయించారు. జగన్ పాస్పోర్ట్ను ఐదేళ్లకు రెన్యువల్ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. వెంటనే జగన్.. విజయవాడ స్థానిక పాస్పోర్ట్ కార్యాలయంలో పాస్పోర్ట్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఆయన వేసిన 2018 పరువు నష్టం కేసు ఇంకా పెండింగ్లో ఉందని, కావున ఎన్ఓసీ తీసుకురావాలని పాస్పోర్ట్ కార్యాలయ అధికారులు కోరారు. దీంతో మరోసారి కోర్టు మెట్లెక్కారు వైఎస్ జగన్. ఎన్ఓసీ కోసం విజవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టును ఆశ్రయించారు. అయితే జగన్ పాస్పోర్ట్ ఏడాదికి మాత్రమే రిన్యువల్ చేయాలంటూ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దాంతో పాటుగా రూ.20వేల సొంతపూచీకత్తు కూడా సర్పించాలని తెలిపింది. కాగా ఈసారి జగన్ ప్రత్యేక కోర్టు వ్యాఖ్యలను ప్రశ్నిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో భాగంగానే పూచీకత్తు విషయంలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది.